

# నవభూమి హైదరాబాద్

29 అక్టోబర్,2024 మంగళవారం|పేజీలు:9

www.epaper.navabhoomi.in


## కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలకు

# నోటీసులు

- విచారణకు రావాలని మోకిల పోలీసుల ఆదేశం
- ఓరియన్ విల్లా నెం.40 గోడకు అంటించిన పోలీసులు
- కోర్టును ఆశ్రయించడంతో 2 రోజుల వెసులుబాటు
- అత్యంత ఖరీదైన 49 విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం
- పరారీలోనే ఉన్న పాకాల రాజేంద్ర ప్రసాద్






**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 28:** జన్వాడ ఫాంహౌస్ రేవ్ పార్టీ కేసులో నిందితుడైన కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలకు మోకిల పోలీసులు నోటీసు ఇచ్చారు. సోమవారం ఉదయం 11 గంటలకు మోకిల పోలీస్ స్టేషనుకు రావాలని బిఎన్ఎస్ఎస్ చట్టం 35(3) సెక్షన్ ప్రకారం మోకిల పోలీసులు నోటీసు జారీ చేశారు. రాయదుర్గంలోని ఓరియన్ గేటెడ్ కమ్యూనిటీలోని విల్లా నెంబర్ 40 ఇంటి గోడకు నోటీసును అంటించారు. ఎఫ్ఐఆర్ నెంబర్ 311/2024లో సెక్షన్ 25, 27, 29, ఎన్డిపిఎస్ యాక్ట్-1985, సెక్షన్ 3,4 తెలంగాణ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్టు మోకిల పోలీసులు జారీ చేసిన నోటీసులో పేర్కొన్నారు. విచారణకు హాజరుకాకుండా నిబంధనలు అతిక్రమిస్తే బిఎన్ఎస్ఎస్ యాక్ట్ 35(3),(4),(5),(6) సెక్షన్ల ప్రకారం అరెస్టుకు గురవుతారని నోటీసులో తెలిపారు. పాకాల రాజేంద్రప్రసాద్ పరారీలో ఉండగా ఇంట్లో కూడా ఎవరూ లేకపోవడంతో గోడకు నోటీసును అంటించారు.

కాగా రాజ్ పాకాల పోలీసుల అరెస్టు నుండి తప్పించుకోవడానికి సోమవారం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. జడ్జి విచారణ జరిపి రెండు రోజులు గడువు ఇవ్వడంతో స్వల్పకాలిక ఊరట లభించింది. మోకిల పోలీసుల ముందు హాజరు కావడానికి పాకాల రాజేంద్రప్రసాద్ కు రెండు రోజుల గడువు లభించినట్టయింది. నిబంధనలను అనుసరించి తదుపరి చర్యలు తీసుకోవాలని పోలీసులను న్యాయమూర్తి ఆదేశించారు.

**ఖరీదైన 49 విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం: ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ దశరథ్**

కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీ కేసులో ఎక్సైజ్ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి వరకు సోదాలు కొనసాగించారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ సమీపంలోని ఓరియన్ విల్లా నెంబర్ 40లో ఉంటున్న కేటీఆర్ బామ్మర్ది పాకాల రాజేంద్ర ప్రసాద్, విల్లా నెంబర్ 5లో నివసిస్తున్న మరో బామ్మర్ది పాకాల శైలేంద్ర ఇళ్ళల్లో ఎక్సైజ్, ఎన్ఫోర్సుమెంట్ అధికారులు ఆదివారం అర్ధరాత్రి వరకు సోదాలు చేశారు. అత్యంత ఖరీదైన విదేశీ మద్యం బాటిళ్లతో పాటు తాగి పడేసిన ఖాళీ మందు సీసాలను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో బాటిల్ విలువ లక్షలాది రూపాయలు ఖరీదు చేస్తాయని పోలీసులు తెలిపారు. తమ సోదాల్లో మొత్తం 49 విదేశీ మద్యం బాటిళ్లు దొరికాయని రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ దశరథ్ మీడియాకు వెల్లడించారు.

## చిరంజీవికి ఏఎన్నార్

# జాతీయ అవార్డు

- ప్రదానం చేసిన అమితాబ్
- అన్నపూర్ణ స్టూడియోలో అవార్డు ప్రధానోత్సవ వేడుక
- ఏన్నాఆర్ శతజయంతి సందర్భంగా జాతీయ అవార్డ్



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఏఎన్నార్ జాతీయ అవార్డును 2024) నటుడు చిరంజీవి అందుకున్నారు. అన్నపూర్ణ స్టూడియోలో జరిగిన అక్కినేని జాతీయ పురస్కార వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా సెప్టెంబరు 20న నాగార్జున ఈ అవార్డును ప్రకటించిన సంగతి తెలిసిందే. అవార్డు ఇవ్వనున్నామని చెప్పగానే చిరంజీవి ఎమోషనల్ అయ్యారని, దానికంటే పెద్ద అవార్డు లేదన్నారని నాగార్జున తెలిపారు. ఆ కార్యక్రమానికి అక్కినేని కుటుంబ సభ్యులు, పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు.

**ఆ రోజు అమితాబ్ మాటలు విన్నాక.. నా నోట మాట రాలేదు: చిరంజీవి**

"నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత అమితాబ్ బచ్చన్‌కు ముందుగా ధన్యవాదాలు. నాకు ఎప్పుడు ఏ మంచి జరిగినా, నాకు ఎప్పుడైనా అవార్డు వచ్చినా ఆయన నుంచే తొలుతగా నాకు శుభాకాంక్షలు వస్తాయి. కొన్నిసార్లు ఇలా వచ్చి ఆశీర్వదిస్తుంటారు. ఆయన లాంటి బిగ్ స్టార్ నాకు ఈ అవార్డు ప్రదానం చేయడం ఆనందదాయకం" అని అన్నారు ప్రముఖ కథానాయకుడు చిరంజీవి. ఏఎన్నార్ జాతీయ పురస్కారాన్ని అమితాబ్ బచ్చన్ చేతుల మీదుగా అందుకున్నారు.




## కుల గణనలో తెలంగాణ

# ఒక మోడల్

- ప్రజల అభిప్రాయానికి పట్టం కడుతాం
- నేడు మంగళవారం కలెక్టర్లతో కాన్ఫరెన్స్
- వచ్చే నెల 6 నుంచి కులగణన
- కులగణన పై సామాజిక వేత్తలు, మేధావులతో సమావేశమైన డిప్యూటీ సీఎం



**హైదరాబాద్, అక్టోబర్ 28, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో చేపట్టనున్న కుల గణన దేశవ్యాప్తంగా ఒక మోడల్ గా నిలుస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సామాజికవేత్తలు, మేధావులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. కుల గణనలో చేయాల్సిన మార్పులు, చేర్పులు ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారితో సమాలోచనలు జరిపారు. రాష్ట్రంలో వచ్చే నెల 6 నుంచి చేపట్టనున్న కులగణనకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక, దిశా నిర్దేశం చేయడానికి నేడు (మంగళవారం) కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి సమాచారం తీసుకునేందుకు ఇంకా ఎలాంటి ప్రశ్నలు వేస్తే బాగుంటుంది అని వారిని సలహాలు అడిగారు. రాష్ట్రవ్యాప్తంగా 300 మంది సామాజికవేత్తలు, మేధావులు, అభ్యుదయ వాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను, సందేశాలను పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. వీరితో పాటు కుల సంఘాలు, యువజన సంఘాలనుపిలిచి వారి అభిప్రాయాలు తీసుకుంటామని తెలిపారు. వీరితో పాటు బీసీ కమిషన్, ఎస్సీ ఎస్టీ కమిషన్ ఇతర భాగస్వాముల అభిప్రాయాలను సేకరిస్తామని వివరించారు. ప్రణాళిక శాఖ రూపొందించిన ప్రశ్న పత్రం సమగ్రంగా ఉందని సామాజికవేత్త యోగేంద్ర యాదవ్ లాంటి మేధావులు అభినందించిన విషయాన్ని ఈ సందర్భంగా వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేస్తామని ఎన్నికలకు ముందు కామారెడ్డి లో నిర్వహిం చిన బీసీ డిక్లరేషన్ బహిరంగ సభలో ప్రకటించామని, ఆ తర్వాత కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని పొందుపరిచామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేసి ఇచ్చిన హామీని అమలు చేయడానికి కార్యరూపం తీసుకువచ్చామని తెలిపారు. పాత కమిషన్ కాలం ముగిసిన వారంలోపే కొత్త బీసీ కమిషన్ వేశామని, బీసీ సంక్షేమం అభ్యున్నతి పట్ల ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని తెలిపారు. ఇప్పటికే నాలుగు జిల్లాల్లో 56 ఇండ్లు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని కులగణన సర్వే పూర్తి చేసినట్టు తెలిపారు. న్యాయ పరమైన చిక్కులు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్ మురళి మనోహర్ సూచించారు. రోజుకు ఒక ఎన్యుమరేటర్ 15 ఇండ్లు సర్వే చేయడం భారం అవుతున్న నేపథ్యంలో ఆ సంఖ్యను పదికి కుదించాలని విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సూచించారు. సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరాం, ప్రొఫెసర్ సింహాద్రి, సామాజిక విశ్లేషకుడు పాశం యాదగిరి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన కాదు..ప్రజాపీడన

## చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి: కొలను హనుమంత్ రెడ్డి

### సూరారం డివిజన్‌కు నిధులు మంజూర్ చేయాలి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28: (నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసనమండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీపట్నం మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి 129 డివిజన్ పలు సమస్యల కొరకు వినతి పత్రాన్ని అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, వెంకటేష్, రజాక్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాజుల రామాపురంలో సమస్యలు పరిష్కరించాలి




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28: (, నవభూమి ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారానికై గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలో గల పలు కాలనీలలో వివిధ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి వినతి పత్రం సమర్పించి సమస్యలను త్వరితగతిగా పరిష్కరించాలని కోరడం జరిగినది సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ త్వరలో సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని చెప్పి తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పి.ఎం రెడ్డి నగర్ కాలనీ ప్రెసిడెంట్ వెంకట స్వామి చిత్తారమ్మ దేవి నగర్ కాలనీ జాయింట్ సెక్రెటరీ వెంకటరామిరెడ్డి పాల్గొనడం జరిగినది.

## కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డికి యాదవ్ సంఘం ఆహ్వానం

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ యదవ్ సంఘం వారు నవంబర్ 3,న హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనాలలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని పాల్గొనాలని కోరిన యదవ్ సంఘం ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కుమార్ యదవ్, సురేష్ యాదవ్, శ్రీశైలం యదవ్, జగదీశ్ యదవ్, కుమర్ యదవ్, మహేష్ యాదవ్, అశోక్ యదవ్, ఎ.గోపాల్, పద్మ రావు ,గద్దం విజయ్‌చంద్ర,రాంచందర్, నాయక్ పాల్గొన్నారు



## మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల్ చారి చేతులమీదుగా అవార్డు

■ నర్సింగ్ శ్రీ లత రాణి శీలం అబివిగ్న ముఖ్య పాత్ర



**ఖైరతాబాద్, అక్టోబరు 28 (నవభూమి ప్రతినిధి),** మినిస్టర్ సముద్రాల వేణుగోపాల్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు నర్సింగ్ శ్రీ లతా రాణి కౌంట్లెస్ అవార్డును మాజీ కేంద్ర మినిస్టర్ సముద్రాల వేణుగోపాల్ చేతులమీదుగా అందుకున్నారు నర్సింగ్ శ్రీ లత రాణి ప్రముఖ ఆరోగ్య విద్య సేవలు అందించిన శ్రీ లతా రాణి కి అసాధారణ సేవ వృత్తికి సహకారం చేసినందుకు అవార్డు ప్రదానం చేశారు. నర్సింగ్ శ్రీ లత రాణి మాట్లాడుతూ నాకు ఈ అవార్డు అందుకోవటం చాలా ఆనందంగా ఉంది మరిన్ని సేవా కార్యక్రమాలు చేయటానికి సన్నాహాలు చేస్తుంది అని అన్నారు. కింగ్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికేషన్ ప్రయత్నంముఖ్య అతిథిశ్రీ విఘ్నేశ్వర మార్ట్స్ సొసైటీ




సన్నాయిరాల వేణుగోపాలాచారి కేంద్ర మాజీ మంత్రి తులసి సఫ్నివాస్,చిత్రం సేమ్యామేగాన్ ఒరోవిలరీహూనోరాబుల్ అతిథిబండారి శ్రీచూర్ సంధ్య సినిమా %ఱ% టీవీ నటిహూనోరాబుల్ అతిథి ఎం %ఱ%టివి ఆర్ట్ మే కింగ్ ఇర్ ఏపాటి చేసాము.ఐఆర్ ముసాలిఖాస్త్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ద్వారా ఆర్గనస్ట్,శ్రీచార్ నాని ఫండ చస్వీర లక్ష్మి. కార్థానందం బ్లాగం మొలిటానినే ఇర్ అండెకర్ శ్రీనివాస్ వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు . శీలం. అబివిగ్న

## కృష్ణారావు దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలి

■ కూకట్‌పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

■ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓట్లు బిజెపికి వేయించింది నిజం కాదా..?

■ హైడ్రా ముసుగులో బిఆర్ఎస్ హైడ్రామా ఆడుతోంది

■ తెలంగాణ ద్రోహి మాధవరం కృష్ణారావు

■ గతంలో నీకు టిడిపి వాళ్ళు ఓట్లు వేసి గెలిపిస్తే పార్టీ మారలేదా..?

■ కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేస్తే భవిష్యత్తులో రాజకీయ పుట్టగతులే ఉండవు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 28, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నీకు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికల్లో గెలవాలని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటనలో ఎమ్మెల్యే కృష్ణారావు పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లోకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభివృద్ధి పేరుతో వస్తే రాజీనామా చేయాలని



సవాల్ విసురుతున్నావు కదా.. గతంలో నీకు టిడిపి వాళ్ళు ఓట్లు వేసి గెలిపిస్తే, నువ్వు కూడా అభివృద్ధి పేరుతోనే కదా టిఆర్ఎస్ పార్టీలోకి పోయావు.. అప్పుడు రాజీనామా చేసావా కృష్ణారావు అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో 95 శాతం అభివృద్ధి జరిగిందని, ఎన్నికల్లో ప్రజలు నిన్ను నమ్మి గెలిపించారు అంటున్నావు.. అదే మాట ఇప్పుడు చెప్పి రాజీనామా చేసి ఇప్పుడు ఎన్నికల్లోకి రావాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సుద్దపూస మాటలు మానుకో.. చెరువుల అభివృద్ధి పేరుతో చెరువు స్థలాలను మాయం చేసి, అక్రమంగా సంపాదించింది నిజం కాదా అని ప్రశ్నించారు. అసలు నువ్వు నమ్ముకున్న పార్టీకి మోసం చేసి టిఆర్ఎస్ లో చేరలేవా? ఇది ప్రజలకు తెలియదా? అని అన్నారు. అభివృద్ధికి విఘాతం కలిగిస్తూ కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేస్తే భవిష్యత్తులో రాజకీయ పుట్టగతలే ఉండవని కృష్ణారావు పై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని..బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టించి ఉద్యమకారులను అణిచివేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బిజెపి, కాంగ్రెస్ ఒకటేనని మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.. గత పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కేడర్ తో బిజెపికి పని చేయించి ఓట్లు వేసి టిఆర్ఎస్ అభ్యర్థికి మోసం చేసింది నువ్వు కాదా అని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఎవరు ఏ విధంగా రాజకీయాల్లో రాణిస్తారో కాలమే నిర్ణయిస్తుందన్నారు. బెదిరించే ధోరణి మానుకోవాలని హితవు పలికారు

## ప్రజావాణి కార్యక్రమంలో 71 ఫిర్యాదులు



**మేడ్చల్-నవభూమి :** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (71) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని



ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# నిజాంపేట్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించి సాబేర్ అలీని సన్మానించిన మెయర్





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28:(నవ భూమి ప్రతినిధి)** మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిసిన నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ సాబేర్ అలీ.ఈ సందర్భంగా మేయరు కమీషనర్నిశాలు వాతోసత్కరించి, అభినందనలు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పవన్ కుమార్,అధికారులు దాసయ్య, సుకృత ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివిపి స్లీప్ మ్యాట్రెస్ ఘనంగా ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** కర్మన్‌ఘాట్‌లో విఐపి స్లీప్ మ్యాట్రెస్ ప్రారంభోత్సవం ఏఐ సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మధుయాష్కి గౌడ్ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది మా షాపు యొక్క ప్రత్యేకతలు బోనల్ స్ప్రింగ్ ఐ రెసిలెన్స్ ఫోమ్ నాచురల్ లేటెస్ట్ అందుబాటులో ఉంటాయి షాపు నిర్వాహకులు ముస్తాక్ ఆరిఫ్ అశ్వక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

# రజనీకాంత్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న బండి రమేష్



**కూకట్‌పల్లి, అక్టోబర్ 28, (నవభూమి ప్రతినిధి) :** మూసాపేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తూము రజినీకాంత్ జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేయించి శాలువా కప్పి రజనీకాంత్ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఫాక్ సాగర్ నాలా పైప్ లైన్ రోడ్లో బ్రిడ్జిని నిర్మించాలి

- బిజెపి నాయకులు ఆకుల సతీష్ తదితరులు
- నిజాంపేట్‌లో అక్రమణలకు గురైనా రోడ్డులు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి
- భౌరంపేట్‌లో లహరి గ్రీన్ పార్క్‌లో నాలుగు పార్కులు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (నవభూమి ప్రతినిధి )** కుత్బుల్లాపూర్:సర్కిల్ పరిధిలో సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో పైప్ లైన్ రోడ్డు ఫాక్స్ సాగర్ పై బ్రిడ్జి 13 ఫీట్ల నుంచి లేకపోవడం వల్ల ప్రతినిత్యం వేలాది వాహనాలతో ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు గత 20సంవత్సరాలుగాఇబ్బందిఎదుర్కొంటున్న గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గత సంవత్సరం హడావిడిగా 56 కోట్లతో నాలుగు లైన్ల స్టీల్ బ్రిడ్జి అని హంగామా చేసి చివరికి ప్రజలను మోసం చేశాడు, ఇప్పటికైనా పైప్ లైన్ రోడ్ లో నాలాపై బ్రిడ్జిని సంబంధించి ప్రపోజల్స్ ఎస్ఆర్డ వద్ద 46 కోట్లకి ఆమోదించబడి ఉన్నాయి కావున తక్షణమే మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కి ఫిర్యాదు చేయగా, వారు తక్షణమే ఇంజనీరింగ్ అధికారులతో మాట్లడడమే కాకుండా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా కుత్బుల్లాపూర్ లో పైప్ లైన్ రోడ్ లో బ్రిడ్జిని తక్షణమే ప్రారంభించాలని, గొప్పలు చెప్పుకొని పనులు చేయని ఎమ్మెల్యే ప్రజలకి క్షమాపణలు చెప్పాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో రోడ్ల ఆక్రమణ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం అయింది. నిజాంపేట్ సర్వే నెంబర్ 89, ప్రశాంతి హిల్స్ లో రోడ్ ఆక్రమించుకొని అక్రమ అనుమతులు మరియు గడువు ముగిసిన నిర్మాణం, కాలనీ ప్రజలు %డ% మేము ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం, అదేవిధంగా సర్వేనెంబర్ 178,179 శ్రీకృష్ణ గార్డెన్ వెనుక వైపు ప్రగతి నగర్ లో రోడ్ ఆక్రమించుకొని భారీ భవన నిర్మాణం అనుమతులు పొందడమే కాకుండా నిర్మాణం పై ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం మరియు ప్రగతి నగర్ గ్రీన్ బావర్చి వెనకవైపు సర్వేనెంబర్ 149 లో చూపిస్తూ అనుమతులు పొంది నిర్మాణం మాత్రం 151 మరియు రోడ్ ఆక్రమించుకొని దర్గాగా నిర్మిస్తున్న టిఆర్ఎస్ నాయకుడు వైఖరిపై ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం పై ఈరోజు గత ఫిర్యాదులను జోడిస్తూ అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

లిదుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో బౌరంపేట్ లహరి గ్రీన్ పార్క్ కమ్యూనిటీ నందు నాలుగు పార్కుల్లో ఆక్రమణలు అక్రమ నిర్మాణాల పై ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకొని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వైఖరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఎడిషన్ కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది.కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్, శ్యాం కుమార్ రెడ్డి, మేకల బాలకృష్ణ, నవీన్, మల్లంపేట్ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.పైప్ లైన్ రోడ్ లో బ్రిడ్జిని నిర్మించండి.జీడిమెట్ల కుత్బుల్లాపూర్ నుంచి సుచిత్ర వెళ్లే పైప్ లైన్ రోడ్ లోని (సుభాష్ నగర్) బ్రిడ్జి పనులు ప్రారంభించామని గొప్పలు చెప్పుకున్న టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద ఇప్పటికీ పని ఎందుకు మొదలు పెట్టలేదు తక్షణమే నిర్మాణానికి అనుమతులు నిర్మాణ పనులు మొదలు పెట్టాలని డిప్యూటీ కమిషనర్కుత్బుల్లాపూర్విజ్ఞాపనపత్రంఇవ్వడంజరిగింది..నిజాంపెట్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ నిజాంపేటలో రోడ్డు ఆక్రమణ, అక్రమ నిర్మాణం, అనుమతులపై చర్యలు తీసుకోవాలని దుండిగల్ లాహరి గ్రీన్ పార్క్ ఆక్రమణలపై అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కి ఫిర్యాదు చెయడం జరిగిందని ఆకులు సతీష్ టి సభ్యులు తెలిపారు.












# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు




**హైదరాబాద్, అక్టోబర్ 28, నవభూమి ప్రతినిధి-** సబ్ ట్యాంక్ లోనిజేఎన్టీయూ జవహర్లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనివర్సిటీ సమస్యలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉన్న నిరుపయోగంగా ఉన్న ఆ భూమిని ను యూనివర్సిటీ జే ఎన్ ఏ ఎఫ్ ఏ యు కేటాయిస్తున్నట్లు ప్రకటించం ప్రకటించడం పట్ల యూనివర్సిటీ అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలోయూనివర్సిటీ ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చొరవతో విద్యార్థులకు అవసరమైన 10 ఎకరాలస్థలం కేటాయించడం గొప్ప విషయమని జోహార్ లాల్ నెహ్రూ ఆర్ట్ టెక్చుర్ ఫైనాన్స్ విద్యార్థుల కోరిక నెరవేరిందని తెలిపారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన చెప్పారు యూనివర్సిటీ రిజిస్ట్రార్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలుసునని విద్యార్థిని దృష్టిలో పెట్టుకుని 10 ఎకరాల స్థలాన్ని కేటాయించినందుకు ఆయన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు చెప్పారు ఈ సమావేశంలో ప్రొఫెసర్ వినోద్ మాట్లాడుతూ మాసబ్ ట్యాంక్ లో విద్యార్థుల సమస్యను గుర్తించిన ముఖ్యమంత్రి కి అభినందనలు తెలిపారు ఈ సమావేశంలో ప్రొఫెసర్ రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన ఉండి పై ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ కేటాయించినందుకు ఆయన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా బ్రోచర్ను ఆవిష్కరించారు

# సిఎం రేవంత్ రెడ్డి మీద అనుచిత వక్యలు చేసిన హరీష్ రావును వెంటనే అరెస్ట్ చేయాలి: ఫిషరీస్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ డిమాండ్





**ఖైరతాబాద్, అక్టోబరు 28 (నవభూమి ప్రతినిధి),** గాంధీ భవన్ జరిగిన మీడియా సమావేశంలో ఫిషరీస్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన సీఎం పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి ని మాజీ మంత్రి హరీష్ రావు అవమానించిండు.వెంటనే సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు క్షమాపణ చెప్పాలిలేదంటే హరీష్ రావుని అసెంబ్లీ లో అడుగు పెట్టనియ్యంసీఎం రేవంత్ రెడ్డి ని అవమానకరంగా మాట్లాడితే ఉరుకోము, సీఎం పదవికి రేవంత్ రెడ్డి వన్నె తెచ్చారు.సీఎం అంటే క్రెడిబులిటి మాన్ అని రేవంత్ రెడ్డినిరూపించిండు.సీఎం రేవంత్ రెడ్డిని అవమానించినందుకు ఈనెల 26న హరీష్ రావుపై బేగంబజార్ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాముఆయన పై 352 352(1) 353 సెక్షన్లలో పోలీసులు కేసు నమోదు చేశారు.వెంటనే హరీష్ రావును అరెస్ట్ చేయాలిహరీష్ రావు లాంటి నాయకుల వలన తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని మెట్టు సాయికుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత పిల్లల కోసం పుస్తకాలు, స్టేషనరీ వస్తువులను రెడ్ క్రాస్‌కు అందజేసిన ర్యాడ్ క్లిప్ గ్రూప్ ఆఫ్ స్కూల్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు: కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**ఖైరతాబాద్, అక్టోబరు 28 (నవభూమి ప్రతినిధి),** వరద బాధిత పిల్లల కోసం పుస్తకాలు, స్టేషనరీ వస్తువులను రెడ్ క్రాస్ కు అందజేసిన ర్యాడ్ క్లిప్ గ్రూప్ ఆఫ్ స్కూల్ –స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ ఛైర్మన్ మామిడి భీమ్ రెడ్డి ఆదేశాల మేరకు యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ మణిదీప్ ఆధ్వర్యంలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ చొరవతో బాలానగర్ లో ర్యాడ్ క్లిప్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం ఇటీవల తెలంగాణ లోని ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, ఆంధ్రాలోని విజయవాడ లో సంభవించిన వరదలలో నష్టపోయిన వరద బాధిత పిల్లల కోసం 5000 పుస్తకాలు, స్టేషనరీని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖకు బుధవారం అందజేశారు. దీనిలో భాగంగా గత కొన్ని రోజుల నుండి హైదరాబాద్ లోని మొత్తం స్కూల్, కళాశాలల నుండి వరద బాధితుల పిల్లల కోసం రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ పుస్తకాలు, స్టేషనరీ ని సేకరిస్తున్నారు. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సేవా భావం తో ఈ కార్యక్రమంలో భాగంమైన ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ర్యాడ్ క్లిప్ స్కూల్ మేనేజ్మెంట్ సభ్యులు వరుణ్, పాఠశాల హెడ్ మాస్టర్ మాధవి కి రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో రెడ్ క్రాస్ తో సేవా కార్యక్రమాలను చేయాలని హైదరాబాద్ జిల్లా శాఖ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరొకసారి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ఛైర్మన్ మామిడి బీమ్ రెడ్డి పాల్గొన్నారు



# పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్స్ వెంటనే విడుదల చేయాలి

- శంషాబాద్‌లో విద్యార్థుల ర్యాలీ
- తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా వినతి పత్రం అందజేత
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.వై ప్రణయ్





**రాజేంద్రనగర్ అక్టోబర్ 28 (నవభూమి)** పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజ్ రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు కె వై ప్రణయ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ పురపాలక పరిధి లో సోమవారం ఎఫ్ ఎఫ్ ఐ ఆధ్వర్యం లో కలశాల విద్యార్థులచే ర్యాలి తహశీల్దార్ కార్యాలయం ముందు నినాదాలు చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించి తహశీల్దార్ రవీందర్ దత్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు కె వై ప్రణయ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలనీ అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థుల కు గత 6 సంవత్సరాల నుండి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు చేపట్టారనీ ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు విద్య రంగా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవనీ అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్నటువంటి భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ను అలాగే స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి అన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హర్ష, సతీష్, సాయి, స్పందన, సోనాలి,ప్రవళిక, తరుణ్, మహేష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దుండిగల్ గ్రామంలో కల్లుకౌంపౌండ్ విషయం రాజకీయాలకు తావులేదు

- దాదాపు 250మంది కల్లుకౌంపౌండ్ మీద ఆధారపడి జీవిస్తున్నారు
- పూర్వం నుంచి కల్లుకౌంఫౌండ్ నడిపిస్తున్నాం,
- దుండిగల్ కల్లుగీత సహకారం సంఘం గౌరవాధ్యక్షురాలు, ఎల్ నర్సింహగౌడ్,ఎల్ బిక్షపతి గౌడ్, పాండుగౌడ్,





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28:** దుండిగల్ గ్రామంలో కల్లుకౌంఫౌండ్ విషయం లో రాజకీయాలకు తావ్ లేదనీ దుండిగల్ గౌడ్ సంఘం గౌరవాధ్యక్షులు ఎల్ నర్సింహగౌడ్, అధ్యక్షులు ఎల్ భిక్ష పతిగౌడ్, ప్రధాన కార్యదర్శి పాండు గౌడ్ అన్నారు. సోమవారం దుండిగల్ గ్రామంలో గౌడ్ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పూర్వం నుంచే కల్లుకౌంఫౌండ్ నడుస్తుందన్నారు. ముప్పై రూపాయల పన్ను గ్రామపంచాయతీ లో చెల్లిస్తుండగా, ప్రస్తుతం మున్సిపాలిటీ కి రు.15వందల యాభై రూపాయలు చెల్లిస్తున్నామన్నారు.అప్పటో గౌడ సంఘానికి 350గజాల స్థలం గ్రామపంచాయతీ ముందునుంచే కేటాయించారన్నారు.ప్రభుత్వం గౌడ్ సంఘానికి వర్తించే విధంగా చూడాలన్నా రు. ఈ సమావేశంలో గౌడ్ సంఘం సేక్రటరీ లింగం గౌడ్, యాదయ్య గౌడ్, లక్ష్మీ నారాయణ గౌడ్, జహింగీర్ గౌడ్, కృష్ణ గౌడ్,రుక్మయ్యగౌడ్,జయరామ్ గౌడ్,మోహదాస్ గౌడ్, సభ్యులు హాజరయ్యారు.

# మిషన్ భగీరథ పైపులకు మోటర్లు

**చర్ల అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో యదేచ్ఛగా మిషన్ భగీరథ పైపులకు మోటర్లు బిగించుకొని నీళు దోచుకుంటున్న వైనం ఇది. ఎవరికి ఇష్టం వచ్చినట్టుగా చర్ల మండలం టౌన్ మొత్తం ఇదే పద్ధతి. పట్టించుకోని పంచాయతీ సిబ్బంది, మిషన్ భగీరథ అధికారులు. ఈ ఘటనపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు గ్రామమంతా మిషన్ భగీరథ నీళ్లు రావట్లేదని ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన నిమ్మకు నీరు ఎత్తినట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. కొందరు ప్రజలు చరవాణి ద్వారా ఫిర్యాదు చేసిన మీరు కూడా పెట్టుకోండి అని అధికారులు అంటున్నారు.

# దుండిగల్ గౌడ సంఘానికి న్యాయం చేస్తా: మంత్రి పోతున్నాం ప్రభాకర్, మధుయాష్కీ






**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధిలోని దుండిగల్ గౌడ్ సంఘానికి న్యాయం చేస్తామని బిసి సంక్షేమ శాఖామంత్రి పోన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ క్యాంపనింగ్ కమిటి చైర్మన్ మధుయాష్కీ అన్నారు. సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ మధుయాష్కీ గౌడ్ ను దుండిగల్ గౌడ్ సంఘం గౌరవాధ్యక్షుడు ఎల్ నర్సింహగౌడ్, ఆద్వర్యంలో అధ్యక్షులు ఎల్ భిక్ష పతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పాండు గౌడ్ కలిసి వినతిపత్రం అందజేశారు. గౌడ సంఘానికి ప్రభుత్వం పరంగా సహాయం సహకారాలు అందిస్తామన్నారు. కులవృత్తి నమ్మకోని జీవిస్తున్నా గీతా కార్మీకలను ప్రభుత్వం అందుకుంటుంది న్నారు. మంత్రులను కలిసిన వారిలో లింగంగౌడ్, పాండు రంగం,శివకూమార్,శ్రీనివాస్,నర్సింగౌడ్,శ్రధర్ గౌడ్, రాజ్ గౌడ్, అరుణ్ గౌడ్,ఎల్లయగౌడ్ తదితరులు ఉన్నారు.

# చుట్టు ముట్టిన గాగిల్లాపూర్ తండా వాసులు, వెనుదిరిగి కమిషనర్

## మహిళను చూసి,ఛాంబర్‌లో ఉండి పోయిన కమిషనర్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గాగ్గిలాపూర్ తండాకు ఓ కూల్చివేత విషయం లో కమీషనర్ సత్యనారాయణ, టిడిపిలో సంజన సిబ్బందితో పాటు, పోలీసులను తీసికేళ్లారు. తండా వాసులు పెద్దమొత్తంలో కదిలిరావడంతో ,కొద్ది సేపు అధికారులకు,తండావాసులకు వాగ్వివాదం జరిగింది. చేసేది ఏమి లేక, కమీషనర్,టౌన్ ప్లానింగ్ సిబ్బంది వేను దిరిగి కార్యాలయం కు చేరుకున్నారు. కార్యాలయం వద్ద వెచి ఉన్న మహిళా, కమీషనర్ కోసం పోద్దుపోయాదాక, చూసి,చూసి, వేల్లిపోగా, ఆ తర్వాత కమీషనర్ ఛాంబర్ నుంచి బయటకు వచ్చి, చడి,చూపుడు, లేకుండా,కారులో వేల్లి ఫోయారు.ఈ సమస్య ఎటు వైపు మళ్లుతుందో చూడాల్సిందే.





# యాదగిరిగుట్టలో యాదాద్రి భువనగిరి గురుపూజోత్సవం

**యాదగిరిగుట్ట-నవభూమి:** యాదాద్రి భువనగిరి గురుపూజోత్సవం ఎంతో గౌరవంతో నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సదుల మధుసూదన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. రమేశ్ రావు, రాష్ట్ర సలహాదారు కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర సహకార అధ్యక్షులు వినయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, జిల్లా అధ్యక్షులు ఆచయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి కృష్ణం రాజు, ఖజాంచి జయలక్ష్మి రాష్ట్ర, జిల్లా, మండల ట్రస్మా నాయకులు, జిల్లా కార్పొస్పాండెంట్లు, ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల అంకితభావానికి మరియు సమాజంలో వారికి ఉన్న ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, వారికి హృదయపూర్వకంగా అభినందనలు తెలిపింది. ఉపాధ్యాయులు బాలలకు సమగ్ర విద్యను అందించడం, మానసిక వికాసాన్ని ప్రోత్సహించడం, మరియు నైతిక విలువలను నేర్పించడంలో కీలక పాత్ర పోషిస్తారు. వారే మన సమాజానికి నిజమైన మార్గదర్శకులు, భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసే జ్ఞానదాతలు.

ట్రస్మాఈ సందర్భంగా తన కర్తవ్యాలను అంకితభావంతో నిర్వహించే అందరు ఉపాధ్యాయులను అభినందిస్తూ, వారి క్రమశిక్షణ, బోధనా పట్ల ఉన్న నిబద్ధత వారిని విద్యారంగంలో అసలైన పునాదిగా నిలిపిందని ప్రశంసిస్తుంది. గురుపూజోత్సవం ద్వారా ఈ గురు-శిష్య సంబంధాన్ని గౌరవిస్తూ, వారి సేవలను ప్రశంసించడం మనందరి బాధ్యతగా భావిస్తున్నాము.

ఈ ఉత్సవం విద్యా నాణ్యతను పెంపొందించడంలో ఉపాధ్యాయుల క్రియాశీలక పాత్రను చూపించడమే కాకుండా, సమాజంలో ప్రతిభావంతులైన వ్యక్తులను తీర్చిదిద్దడంలో వారు చేసే కృషిని గుర్తు చేసింది. ట్రస్మా నాయకత్వం విద్యా అభివృద్ధి పట్ల తమ కట్టుబాటును పునరుద్ఘాటిస్తూ, భవిష్యత్తు తరాలను సమర్థవంతులుగా తీర్చిదిద్దడంలో తాము ముమ్మరంగా శ్రమిస్తున్నట్లు తెలియజేస్తుంది.

ఈ కార్యక్రమం ట్రస్మా వంటి సంస్థలకు ఒక స్ఫూర్తిగా నిలుస్తోందని ట్రస్మా సలహాదారు,లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు ఉపాధ్యాయులు ప్రదర్శిస్తున్న అంకితభావం, నవీనత మరియు సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవడానికి ప్రేరణ ఇస్తోంది. ఉపాధ్యాయుల పాత్రను గుర్తించి, గౌరవించే వాతావరణాన్ని సృష్టించడం ద్వారా, ట్రస్మా సమగ్రమైన, నైతికతతో నడిచే యువతను పోషించే మార్గదర్శక కాంతిగా నిలుస్తుంది. విద్యా జ్ఞానాన్ని అందించడం మాత్రమే కాకుండా, కరుణ, పట్టుదల మరియు ప్రతిభను పెంపొందించే సంస్కృతిని నిర్మించడం ముఖ్యం. ఈ సందర్భాన్ని స్మరించుకుంటూ, ప్రతి ఉపాధ్యాయుడి ప్రయాణాన్ని, వారి త్యాగాలను, మరియు బాలలకు వెలుగు ప్రసరించే దిశలో వారి సంకల్పబలాన్ని మనం గౌరవించుకుందాం. మనం సమిష్టిగా బాధ్యతగల, నమ్మకమైన, మరియు కరుణతో నిండిన భవిష్యత్తు నాయకులను పెంపొందించే విద్యా వాతావరణాన్ని సృష్టించడంలో పని చేయవచ్చున్నారు.















# ప్రెస్ న్యూబుల్ ఛాంపియన్ ఘోలు 2పై పరిచయం

## సతర్ బాగ్ ముషీరాబాద్లో ఎడ్ల హరిబాబు యాదవ్





**ఖైరతాబాద్, అక్టోబరు 28 (నవభూమి ప్రతినిధి),** ప్రెస్ న్యూ బుల్ ఛాంపియన్ ఘోలు 2పై పరిచయం వేదిక సతర్‌బాగ్ ముషీరాబాద్ లోని సతర్ బాగ్ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎడ్ల హరిబాబు యాదవ్ అల్ ఇండియా యాదవ మహాసభ స్టేట్ జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ ఈసారి జరగబోవే సదర్ ఉత్సవాల సందర్భంగా బరువు 3000 హయ్యర్ వుల్టే సర్రా పాల్గొన గోన బోతుందని తెలియజేశారు ఈ సదర్ కార్యక్రమం నవంబర్ 2 జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి ఎంఎల్ఏ ముఠా గోపాల్ వారి తనయుడు జయసింహ పాల్గొనీ మాట్లాడుతూ నవంబర్ 2 న అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సదర్ పండుగ తెలంగాణా లోనే చాలా ప్రసిద్ధి చెందిన పండుగ అని తెలిపారు

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డిని పరామర్శించిన బండి రమేష్



**కూకట్‌పల్లి, అక్టోబర్ 28, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి కి ఇటీవల అనారోగ్యానికి గురి అయ్యారు. మోకాళ్ళకు ఇటీవలే శస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సోమవారం బాలా నగర్‌లోని ఆమె నివాసానికి వెళ్ళి పరామర్శించారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమంలో యధావిధిగా చురుగ్గా పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, దినేష్ కుమార్, శ్రీకాంత్ పటేల్, యుగంధర్, అస్లాం, అరుణ్, నయీమ్, కిట్టు, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**హైదరాబాద్, అక్టోబర్ 28, నవభూమి ప్రతినిధి**లితన కుమారుడి పెళ్లికి రావలసిందిగా కోరుతూ చౌటుప్పల్ మండలం తుప్రాన్ పేట మాజీ సర్పంచ్ చక్రం జంగయ్య రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఆహ్వానించారులిలలిజంగయ్య-మంగమ్మల జేష్ఠ కుమారుడు వినయ్ కుమార్ పెళ్లి అబ్దుల్లాపూర్ మెట్ మండలం బలిజగూడకు చెందిన ఉప్పు రాజు-సరితల కూతురు హన్విక (మంజుల)తో వచ్చే నెల 9వతేదీ ఉదయం 10:34గంటలకు జరుగుతుంది, ఈ సందర్భంగా జంగయ్య తన కుమారుడు వినయ్ కుమార్ తో పాటు సోమవారం ఎంపీ రవిచంద్రను కలిసి పెళ్లి పత్రికను అందజేసి హృదయపూర్వక ఆహ్వానం పలికారులి

# బీసీ గర్జన పోస్టర్ విడుదల

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** బీసీ గర్జన పోస్టర్ను ఎల్బీనగర్ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ప్రముఖ బీసీ నాయకుల మధ్యలో పోస్టర్ విడుదల చేయడం జరిగినది 3- 11- 2024 హలో బిసి చలో మిర్యాలగూడ ఎన్ఎస్పి గ్రౌండ్ లో నిర్వహణ ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో బీసీలు హాజరు కావాల్సిందిగా కోరుచున్నాము. బీసీల హక్కుల సాధన కోసం జరిగే ఈ బహిరంగ సభకు ప్రధాన వక్త తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు రాజు కే వి గౌడ్ బొమ్మ రఘురాం నేత వేముల కొండల్ గౌడ్ బాలకృష్ణ అవ్వారు వేణు కుమార్ దుర్గయ్య గౌడ్ బొంగు వెంకటేష్ గౌడ్ కోట్ల వాసుదేవ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన కాదు..ప్రజాపీడన: హరీశ్ ఎద్దేవా



**హైదరాబాద్, అక్టోబర్ 28, నవభూమి ప్రతినిధి** రాష్ట్రంలో 11 నెలల కాంగ్రెస్ పాలన, రేవంత్ పాలన చూస్తే ప్రజాపాలన కాదు ప్రజా పీడన సిఎం వికృత రూపం బట్టబయలైంది. ఏ వర్గానికి కూడా తాము ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ధర్నాలతో అట్టుడుకుతున్నది. నోటికి వచ్చినట్లు మాత్రమే మాట్లడమే తెల్సు. ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదు. అడిగితే నోటికి ఇష్టం వచ్చినట్లు తిడుతున్నావు.

కొత్త హామీలు కాదు, కెసిఆర్ మానవీయ కోణంలో ప్రారంభించిన పథకాలు ప్రారంభించడం లేదు.బతుకమ్మ చీరెలు లేవు, రైతు బంధు లేదు. మేము ఇచ్చేది కూడా ఇవ్వడం లేదు.రుణమాఫీ కాలేదు. పంటలు కొనే దిక్కు లేదు

పత్తి ఎక్కడైనా కొనుగోలు చేశారా 7521 ఏం ఎస్ పి అని చెప్పి మోసం చేశారు..క్వింటా 5వేలకు అమ్ముకుంటున్నారు బోనస్ అని చెప్పి బోగస్ చేసావు

అదిలాబాద్, ఖమ్మం, వరంగల్ లో రైతులు రోడ్డెక్కారు తక్కువ ధరకు వరి అమ్ముకునే పరిస్థితి మక్కలు కొనుగోలు దిక్కు లేదు. సోయాబీన్ పంట కొన్నవి కూడా వాపస్ ఇచ్చే పరిస్థితి అదిలాబాద్ జిల్లాలో కలెక్టర్ కాళ్ళ మీద పడే దుస్థితివిద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులను మోసం చేసావు. నిరుద్యోగుల హామీ ఏమైంది. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యార్థి భరోసా కార్డు అని మోసం చేసావు. ఫీజు రీయింబర్స్మెంట్ లేదు. విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే మొద్దు నిద్ర పోతున్నారు. తక్షణం పెండింగ్ డీఏ లు, పీ ఆర్ సి అని చెప్పి ఉద్యోగులను మోసం చేసావు ఒక్క డిఏ ఇచ్చి దీపావళి చేసుకో అంటున్నావు మేము క్లియర్ చేసిన డీఏ ఇచ్చి గొప్పలు చెబుతున్నావు రిటైర్డ్ ఉద్యోగులకు పైసలు ఇవ్వని ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉసురుపోసుకొని వర్గాలు ఏమైనా ఉన్నాయా.. ప్రతిపక్షం మీద దాడులు చేస్తున్నారు. ముఖ్యమంత్రికి మెదడులో విషం తప్ప విజన్ లేదు. అవగాహన లేక, పరిపాలన రాక రాష్ట్రాన్ని దివాలా తీశావు మేము పోరాటం చేస్తుంటే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నావు రుణమాఫీ గురించి మాట్లాడితే వికృతంగా మాట్లాడారు నా మీద బాడే షేమింగ్ చేశారు మూసి అక్రమాలు బట్టబయలు చేసే ప్రయత్నం చేస్తే కేటీఆర్ మీద దాడి చేస్తున్నావు కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకొని పోరాటం చేస్తున్నావు మూసి అభివృద్ధికి కాదు, అవినీతి వ్యతిరేకం అని కేటీఆర్ చెప్పారు.ఆయన క్యారెక్టర్ దెబ్బ తీసే యత్నం చేసావు ఏడాది కూడా పూర్తి కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఇంత వ్యతిరేకత.ప్రజా పాలన అని రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగిస్తున్నడు. పది నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్డెక్కి నిరసనలు తెలియజేసే దుస్థితి. పురుగుల్లేని భోజనం కోసం గురుకుల పిల్లలు స్కాలర్ షిప్పుల కోసం విద్యార్థులు

ఉద్యోగాల కోసం నిరుద్యోగులు

రుణమాఫీ, రైతు బంధు కోసం రైతన్నలు

జీతాల కోసం ఆశాలు, అంగన్ వాడీలు

డీఏ, పీఆర్సీ కోసం ప్రభుత్వ ఉద్యోగులు

నిధులు విడుదల చేయాలంటూ గ్రామ పంచాయతీ సిబ్బంది

ఫార్మా కంపెనీలను వ్యతిరేకిస్తూ పల్లె ప్రజలు

ఇండ్లు కూలగొట్టొద్దని హైడ్రా బాధితులు

సమస్యలు పరిష్కరించాలంటూ పోలీసులు

పింఛన్లు పెంచాలంటూ వృద్ధులు

ఇలా రాష్ట్రంలో.. బడిలో చదువుకునే పిల్లల నుంచి పింఛన్లు అందుకునే అవ్వాతాతల వరకు అందర్నీ సక్సెస్ ఫుల్ గా రోడ్ల మీదకు తెచ్చినవు.

%శీ% కేసీఆర్ పదేళ్ల కాలంలో అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటే, పది నెలల పాలనలో నువ్వు అందరి కడుపు కొట్టినవు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచినవు. ఫ్యామిలీ ఫంక్షన్ జరిగితే తప్పుగా ప్రచారం చేస్తున్నారు. రేవ్ పార్టీ జరగకముందే అడ్డగోలుగా మాట్లాడుతున్నారు

రేవ్ పార్టీల్లో కుటుంబ సభ్యులు ఉంటారా..? దీపావళి పండుగ జరుపుకుంటే దాడి చేశారు రెయిడ్ చేసిన అధికారులే చెప్పారు. అక్కడ ఏమి దొరకలేదని.

దురదృష్టవశాత్తు కొందరు మీడియా కూడా జరగంది, జరిగినట్లు ప్రచారం చేయడం బాధాకరం మా అభిప్రాయాలు తీసుకోకుండా మంచిది కాదు. మీడియా అలోంచించాలి. కేటీఆర్ గారు ప్రజల సమస్యల మీద కొట్లడితే, కక్ష తీర్చుకునే విధంగా ప్రభుత్వం చూస్తున్నది మీరు ఎంత భయపెట్టిన మేము పోరాటం ఆపము. మూసి అభివృద్ధిని ప్రారంభించింది కేసీఆర్ . గోదావరి నీళ్ళు ముసికి తెచ్చే ప్రయత్నం చేసింది కేసీఆర్ మూసి పెరితి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తం అంటే, అర్చకలు, అవినీతి పల్పడితాం అంటే సహించబోము పోలీసులు తమ కుటుంబ సభ్యులను తామే అరెస్టు చేసే ప్రయత్నం కాంగ్రెస్ నాయకులు తమను తామే చంపుకునే పరిస్థితి అధికారంలోకి వస్తే పోలిసులు కష్టాలు తీర్చితమని చెప్పారు. మేము అదే కుటుంబం అన్నారు

ఇదెక్కడి న్యాయం అని అదితే ఉద్యోగాలు ఊడగొడుతారా? పండుగ పూట వారికి ఎందుకు ఏడిపిస్తున్నావ్ నిన్ను కంటికి రెప్పలుగా కాపాడుతున్న వారి మీద ఎందుకు అంత కష్టం కిరాయి మూకలుగా పోలీసులను ట్రీట్ చేస్తున్నారు., ఇచ్చిన మాట అమలు చేయాలి అంటున్నారు. వారిని పిలుచుకొని ఎందుకు మాట్లాడటం లేదు సెలవు కావాలంటే సర్వీసు నుండి తొలగిస్తారా? రక్షక భటుల రక్షణ లేని రాక్షస పాలన ఈ రాష్ట్రంలో నడుతున్నది నేరస్తుడు పాలకుడు అయితే రేవంత్ పాలన లాగ ఉంటుంది పోలిసు పాలన అంటారు, మరి పోలీసుల మీద నిర్బంధం ప్రయోగిస్తే ఏమంటారు.. రేవంత్ రెడ్డి పాలన అంటారు పండుగ, పెళ్లిళ్ల సీజన్ లో ఎవరైనా 144 సెక్షన్ పెడుతారా? బట్టలు కొనొద్దు, ఫంక్షన్ షాపింగ్ చేయవద్దా రజాకర్ రాజ్యం లెక్కనే రేవంత్ పాలన ఉంది ప్రజలు అంటే ఎందుకు అంత భయం కంచెలు లేని పాలన అని ఆంక్షల పాలన తెచ్చారు.

ఎస్పీ కాళ్ళ మీద పడి వేడుకుంటున్నారు. పొంకనాలు కొట్టి నేడు ఉన్న ఉద్యోగాలు ఉదగొడుతున్నావు అశోక్ నగర్ ను శోక నగర్ గా మార్చింది రేవంత్ రెడ్డి పిల్లల వీపులు కమిలి పోయే విధంగా కొట్టినవు ఇదా ప్రజా పాలన. వ్యతిరేక వస్తుంటే సమాధానం చెప్పలేక డైవర్షన్ పాలిటిక్స్ ఏ ఊరికైనా పోదాం సన్నవడ్లు కొంటున్నారా? ఏ మూలన పత్తి కొన్నారు. వరంగల్, ఖమ్మం పత్తి మార్కెట్ పోదాం అవి పట్టించుకోరు కానీ, ఫ్యామిలీ పార్టీని రేవ్ పార్టీ అని వికృత ఆనందం పొందుతున్నారు బండి సంజయ్ ఆయన స్థాయి దిగజారి మాట్లాడుతున్నారు రేవంత్ తానా అంటే, బండి తందాన అంటున్నాడు. హెూం శాఖ మీదే వాస్తవాలు తెల్సుకుని మాట్లాడు. బాధ్యత పదవిలో ఉంది అవాస్తవాలు మాట్లాడటం కరెక్టేనా ంవంత్ రెడ్డి తరుపున వకాల్తా పుచ్చుకుంటునావు. బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా కాదు, రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా పని చేస్తున్నారు. ప్రజల సమస్యల గురించి ఏనాడు మాట్లాడడు. మేనిఫెస్టో గురించి మాట్లాడడు కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ మంచి కోరుతాడ రామన్నపేట సిమెంట్ ఫ్యాక్టరీ గురించి బిఆరెస్ కొట్లాడితే బిజెపి ఎందుకు మాట్లాడరు పోలీసుల సమస్యల గురించి ఎందుకు మాట్లాడరు ంవంత్ రెడ్డి అదిగో పులి అంటే, బండి సంజయ్ అదిగో తోక అంటున్నాడు కేంద్రం నుండి 500 కోట్లు 15 వ ఆర్థిక సంఘం నుండి వస్తే ఎక్కడికి వెళ్లాయి. కంట్రాక్రర్లకు ఇచ్చారు. 300 కోట్లు నేషనల్ హెల్త్ మిషన్ నుంచి వచ్చాయి. ఎందుకు అడగరు.

# పీహెచ్సీని తనిఖీ చేసిన జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి

**టేకులపల్లి అక్టోబర్ 28 నవభూమి ప్రతినిధి :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఇక్కడ అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. సరిపడా వ్యాక్సిన్ నిల్వలు ఉన్నాయా లేవా అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించి వివిఎం తనిఖీ చేశారు. మండలంలో నమోదవుతున్న జ్వర పీడితుల వివరాలు అడిగి తెలుసుకొని ఇబ్బంది ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని, గర్భిణీల నమోదు చాలా తక్కువగా ఉందని, దీనిని మెరుగుపరచుకోవాలని, అలాగే క్షేత్రస్థాయిలోని సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని సిబ్బంది కొరతను డిఐఓ దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించవలసిందిగా వైద్యాధికారి డాక్టర్ దినేష్



కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ విజయ, శ్రీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జ విజయ, కౌసల్య సింగ్, ధర్మపురి రవికుమార్, నాగలక్ష్మి కిరణ్, కుమారి హారిక, ల్యాబ్ టెక్నీషియన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ కమీషనర్‌గా: సాబేర్ అలీ



**కుత్బుల్లాపూర్-నవభూమి:** నిజాంపేట్ నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ సాభేర్ అలీ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.

# అమ్ ఆద్మీ పార్టీ పేదల సంక్షేమం కోసం పాటుపడుతుంది: తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సుధాకర్



**హైదరాబాద్, అక్టోబర్ 28, నవభూమి ప్రతినిధి-** అమ్ ఆద్మీ పార్టీ పేదల సంక్షేమం కోసం పాటుపడు తుందని తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సుధాకర్ చెప్పారు సోమవారం నాడు సోమాజిగూడ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాదు నగరంలో హైడ్రా పేరుతో మూసి నది వాసులను ఇల్లు కూల్చివేయడం సబబు కాదని చెప్పారు మూసి నది వాసులకు ఇల్లు కూల్చివేసిన వారందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి మరోచోట ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అమ్ ఆద్మీ పార్టీ పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన చెప్పారు చైర్మన్ సల్మామ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని హైడ్రా పేరుతో బుల్డోజర్ తో ఇండ్లను కూల్చవద్దని ఆమె కోరారు కేజ్రివాల్ నేతృత్వంలో రాష్ట్రంలో అమ్ ఆద్మీ పార్టీబలోపేతం కావడం జరుగుతుందని ఆమె తెలిపారు ఈ సమావేశంలో మూసి విక్టిమ్స్ హక్కుల ప్రొడక్షన్ ఫోరం వైస్ చైర్మన్ బి సుధారాణి అధికార ప్రతినిధి జావిద్ షరీఫ్ ,రాము, ఇమ్ము బాయ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ప్లే కార్డు ప్రదర్శన నిర్వహించారు పేదలకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం



**హైదరాబాద్, అక్టోబర్ 28, నవభూమి ప్రతినిధి-** తన పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం.

# కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 28, నవభూమి ప్రతినిధి-** కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి బిలితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ గౌరవ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి నిలిబి ఈరోజు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# డైరెక్టర్ కార్యాలయం సిడిఎంఏ వద్ద ధర్నా

■ **తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో యూనియన్ ఎన్ సబితా మున్సిపల్ కమిషనర్, డైరెక్టర్ కార్యాలయం సిడిఎంఏ వద్ద ధర్నా**

**మేడ్చల్-నవభూమి :** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో యూనియన్ ఎన్ సబితా అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ కార్యాలయం సిడిఎంఏ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యతిథిగా మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ హాజరైనారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుధాకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 2వ తేదీన సంగారెడ్డి మేడ్చల్ రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న మేజర్ గ్రామ పంచాయతీ లన్నిటిని మున్సిపాలిటీలలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది ఈ నిర్ణయం ప్రకారం ఈ మూడు జిల్లాల పరిధిలో విలీన పంచాయితీల లో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించి మున్సిపల్ కార్మికులకు ప్రస్తుతం చెల్లిస్తున్న 16,600 వేతనాన్ని అమలు చేయాలని మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవైతే అందిస్తున్నదో తక్షణమే ఈ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మేడ్చల్ జిల్లా పరిధిలోని పోచారం మున్సిపాలిటీలో ఘట్ కేసర్ మున్సిపాలిటీలో విలీనం చేసిన 11 పంచాయతీల కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలని మున్సిపల్ కార్మికులకు ఏవైతే ప్రస్తుతం పోచారం ఘట్ కేసర్ మున్సిపాలిటీలో అమలు చేస్తున్న వేతనాలు సంక్షేమాలు ఉన్నాయో ఆ ప్రకారం తక్షణమే వీరికి కూడా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గతంలో కూడా వివిధ మున్సిపాలిటీలలో విలీనం చేసుకున్న గ్రామ పంచాయతీలను ఆ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు మున్సిపల్ కార్మికులకు అమలు చేస్తున్న వేతనాలు సంక్షేమ పథకాలు అందించడం జరిగింది. కావున అదే పద్ధతిలో పోచారం మరియు ఘట్ కేసర్ మున్సిపాలిటీలలో విలీనమైన కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలని ఈ సమస్యను పరిష్కరించకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సమస్యల పరిష్కారానికై విలీన కార్మికులందరినీ ఐక్యం చేసి అవసరమైతే రాష్ట్రవ్యాప్త సమ్మెకు కూడా సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి చింతల యాదయ్య మాట్లాడుతూ గత తొమ్మిది పది సంవత్సరాలుగా పంచాయతీలలో ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ ప్రజా సంక్షేమం కోసం సేవలందించిన గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు న్యాయం చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ద్వారా జారీ చేసిన మెమోను తక్షణమే ఉపసంహరించుకోవాలని విలీన పంచాయతీ కార్మికులందరినీ మున్సిపల్ కార్మికులుగా గుర్తించి మున్సిపల్ కార్మికుల వేతనాలను అందించాలని పంచాయతీ కార్మికుల సేవలను శ్రమను గుర్తించి తక్షణమే పోచారం ఘట్ కేసర్ మున్సిపాలిటీలలో వారికి పని కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకురాలు ఎన్ సబితా మాట్లాడుతూ... విలీనమైన పంచాయతీలలో పంచాయతీల అవసరాల మేరకు కార్మికులను పారిశుద్ధ పనులలో నియమించడం జరిగిందని నియమించిన నాటి నుండి నేటి వరకు వివిధ పంచాయతీలలో పనులు చేస్తున్నారని వారి సేవలను గుర్తించి వేతనాలు చెల్లిస్తున్నారని పోచారం పరిధిలోని ఐదు గ్రామ పంచాయతీలు ఘట్ కేసర్ పరిధిలోని ఆరు పంచాయతీలను ఈ రెండు మున్సిపాలిటీలలో విలీనం చేయడంతో విలీన పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు తమ పనికి భద్రత దొరికిందని తమ శ్రమకు గుర్తింపు దొరికిందని శ్రమకు తగ్గ వేతనం వస్తుందని ఎంతో ఆశలతో ఉన్న కార్మికుల ఆశలను కలెక్టర్ మెమో నిరాశపరచిందని తక్షణమే ప్రభుత్వం విలీన పంచాయతీలలోని కార్మికులకు న్యాయం చేయాలని మున్సిపల్ కార్మికులుగా గుర్తించి వేతనాలు పెంచాలని పంచాయతీలలో ఇచ్చిన వేతనాలు కాకుండా మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేయటం జరిగింది. ఈ ధర్నా అనంతరం మున్సిపల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్ రావుని కలిసి నాయకత్వం వినతి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు వారు స్పందిస్తూ తక్షణమే విలీన పంచాయతీలలో కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కార్మికులందరిని పనులకు తీసుకోవాలని రెండు మున్సిపాలిటీల పరిధిలోని కమీషనర్లకు వారు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. మీ సమస్యలు న్యాయమైనమని తక్షణమే సమస్య పరిష్కరించి మిమ్ములను విధుల్లోకి తీసుకోవాలని వారు చెప్పడం జరిగింది. దీంతో నాయకత్వం వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నవారు యూనియన్ నాయకులు వై చంద్రమౌళి ప్రవీణ్ రవి కనకరాజు లక్ష్మణ్ రాజయ్య జంగయ్య రాజు సుజాత ముత్యమ్మ యాదమ్మ లక్ష్మమ్మ హేమలత సావిత్రి సుజాత నరేష్ మహేషు కమల్ బాలరాజు వనమ్మ రేణుక తదితరులు పాల్గొన్నారు.











# కాలుష్య నివారణకు అవగాహన ర్యాలీలు అవసరం:గోపాల్‌రెడ్డి



**హైదరాబాద్-నవభూమి:**దీపావళి కాలుష్య నివారణ మంత్రం ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని, ప్రజల్లో చైతన్యం నింపే ర్యాలీలు విద్యార్థులతో నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలంగాణ గ్రీన్ అంబాసిడర్, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరం మరో ఢిల్లీల కాలుష్య కాసారం కాకముందే అందరం సమిష్టిగా మేలుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు దీపావళి మతాబులు కాల్చకుండా సామాజిక అవగాహనకోసం విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించేందుకు పిలుపునిచ్చారు. దీపావళి పర్వదినం సందర్భంగా దశాబ్దాలుగా బాణసంచా కాల్చుతూ కాలుష్య పెంపుకు కారణం అవుతున్నామని, దాన్ని అడ్డుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కాలుష్యాలతో మానవ సమాజం మనుగడ కోల్పోతున్న నేటి పరిస్థితుల్లో మరింత విజ్ఞతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. భావితరానికి కీలకమైన విద్యార్థుల్లో చైతన్యం వస్తేనే రానున్న రోజుల్లో ఈ కాలుష్య భూతానికి చరమగీతం పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దానిలో భాగంగా ప్రతి స్కూల్ యాజమాన్యం విద్యార్థులతో ఈ దీపావళి వండుగను కేవలం దీప కాంతులతోనే సంబరం చేసుకుందామన్న ప్రతిజ్ఞ తో ర్యాలీలు నిర్వహించేందుకు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్కు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

# అమోయ్ మా ప్లాట్లను ప్రైవేట్ బిల్డర్‌కు కట్టబెట్టారు..మధురానగర్ ప్లాట్ ఓనర్స్ ఆరోపణ

**హైదరాబాద్, అక్టోబర్ 28, నవభూమి ప్రతినిధి-** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ మా ప్లాట్లను ప్రైవేట్ బిల్డర్స్కు కట్టబెట్టారని మధురానగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆరోపించారు. సోమవారం సోమాజిగూడ, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధి హరి ఆంజనేయులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం తట్టిఅన్నారం. గ్రామంలోని సర్వే నంబర్ 108, 109, 110, 111లో సుమారు 70.39 ఎకరాల భూమి ఉందని, స్థల యజమానులు మద్దిసత్యనారాయణ రెడ్డి, మద్ది బాల్ రెడ్డి 1978లో అప్పటి గ్రామపంచాయతీలో అప్రూవల్ పొంది ఉన్నారన్నారు. ఆ స్థలానికి 1980లో ఎంపీ రంగాచారి అనే వ్యక్తికి పవర్ ఆఫ్ ఆధారిటీ ఇచ్చారని తెలిపారు. ఆ వెంచర్లో 1980 నుంచి 2005 సంవత్సరాల మధ్య సుమారు 800 మంది ప్లాట్లను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. అందుకు సంబంధించిన అన్ని పన్నులు ప్రభుత్వానికి కడుతున్నారన్నారు. 2005లో కొందరు అధికారుల, ప్రజాప్రతినిధులు వచ్చి ఈ స్థలం తమది కాదంటూ వాదించారని, దీంతో కోర్టును ఆశ్రయించగా, 2009లో తమకు అనుకూలంగా తీర్పువచ్చిందన్నారు. అంతేకాకుండా 2012లో తహసీల్దార్ వద్ద ట్రిబ్యూనల్లో పిటీషన్ వేశామని, ప్రస్తుతం ఆ కేసు నడుస్తుందన్నారు. 2020లో అమోయ్




కుమార్ జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో తమ ప్లాట్లను ట్రిబ్యూనల్లో ఉన్న కేసును, తమ వద్ద డాక్యుమెంట్లను పరిగణంలోకి తీసుకోకుండా ఆమ్మోద బిల్డర్స్కు కట్టబెట్టారన్నారు. ప్రస్తుతం తమ సొంత ప్లాట్లను తాము చూసుకోలేని పరిస్థితి నెలకొందని, సదరు బిల్డర్స్కు సంబంధించిన వారు గుండాలతో తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారితో ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో లక్ష్మారెడ్డి సత్యనారాయణ, రాంభూపాల్, నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.

# కాసాని వీరేశంను కలిసిన ఆత్మకూరు ఎం నేతాజీ యువజన మండలిసభ్యులు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 :(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కాసాని వీరేష్ ముదిరాజును నేతాజీ యువజన మండలి సభ్యులు హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఎన్.వై ఎం ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ క్రీడలకు,క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వీరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.వై ఎం మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, దొంతర బోయిన భాస్కర్, సభ్యులు ఎలగందుల మహేష్, పలారం బండి మధు, మాటూరి గణేష్,యాస సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న ప్రభుత్వభూమిలో పార్క్‌ను ఏర్పాటు చెయ్యండి

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 28:(నవభూమి ప్రతినిధి )** గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట డివిజన్లో ప్రజలకు ఉపయోగపడే విదంగా జగద్గిరిగుట్టలోని 348/1లో ఉన్న ప్రభుత్వ భూమిలో పార్కు ను ఏర్పాటు చెయ్యాలని సోమవారం ప్రజావాణిలో గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్లో నేటి వరకు ఒక్క పార్కు కూడా లేదని,కాని అనేక ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆ ప్రభుత్వ భూమిలో ఆహ్లాదకరమైన ఒక పార్కును ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ముఖ్యంగా 348/1 సర్వే నంబర్లోని రాజీవగృహకల్ప లో, పోలీస్ స్టేషన్ పక్కన,ఎదురుగా, అదేవిధంగా హెచ్ ఎం టి ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉందని వీటి పైన నిర్ణయాలను తీసుకొని వెంటనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్ రావ్, ప్రజానాట్యమండలి కార్యదర్శి ప్రవీణ్,సిపిఐ మండల నాయకులు శేఖర్,ప్రసాద్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. హరీష్



హైదరాబాద్, అక్టోబర్ 28, నవభూమి ప్రతినిధి- తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. హరీష్.గతంలో కమిషనర్‌గా పని చేసిన హనుమంతరావును యాదాద్రి-భువనగిరి కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో హరీశ్‌ను నియమించారు.

# రాజీవ్ గృహ కల్పవాసులు ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలి

■ బస్సు నడిపిన మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి







**కుత్బుల్లాపూర్ అక్టోబర్, 28: (నవభూమి ప్రతినిధి)** సూరారం రాజీవ్ గృహ కల్ప సూరారం కాలనీ నుంచి బాలానగర్ రూట్ లో నూతన బస్సు ను ఈరోజు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు ఎమ్మెల్సి, ఎమ్మెల్యే, కార్పొరేటర్ ల కృషి తో జీడిమెట్ల డిపో ఒక బస్సు ప్రతి రోజు రాజీవ్ గృహకల్ప నుంచి వీలైనన్ని ట్రిప్పులు తిరుగుతుంది అని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ బస్సు ను వేయించడం జరిగింది అని అన్నారు. అందరు ఈ సదావకాశాన్ని ఉపయోగించు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో వికలాంగుల సంక్షేమ సంఘ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు ఉన్నారు.

# రక్తదాన, మెడికల్ క్యాంప్ కార్యక్రమాల్లో డిసిపి పద్మజ ఐపీఎస్.






**మల్కాజిగిరి-నవభూమి నేరేడుమెట్ అక్టోబర్ 28:** పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం, మల్కాజిగిరి నియోజకవర్గం, నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో లయన్స్ క్లబ్ భాగ్యనగర్, గ్రీన్ సిటీ, సన్ సీడ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం శిబరం, మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి.వి పద్మజ ఐపీఎస్, డి సి పి మల్కాజిగిరి జోన్ , మహేష్ కుమార్ గౌడ్, ఏ సి పి కుషాయిగూడ డివిజన్ హాజరయ్యారు. అనంతరం రక్తదానం చేసిన పోలీస్ సిబ్బందికి, ఇతరులకు డిసిపి పద్మజ ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ నేరేడ్మెట్ సందీప్ కుమార్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది, లైన్స్ క్లబ్ సభ్యులు లయన్ సురేష్ కుమార్, లయన్ జ్యోతిర్మాయ,చారి, డెంటల్ డాక్టర్ హేమత్,సన్ సీడ్ హాస్పిటల్ డాక్టర్ అన్వేష్ వారి ఆసుపత్రి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్‌ని కలిసిన పలు కుల సంఘాలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రతినిధులు





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని పలు కుల సంఘాలు, పలు కాలనీల సంక్షేమ సంఘాలు ప్రతినిదులు, నాయకులు ఈరోజు మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలు విన్న మాజీ ఎమ్మెల్యే గారు వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే కు పలు శు భకార్యాలకు సంబంధించిన ఆహ్వాన ప్రత్రికలు అందజేశారు.

## బీజేపీ సభ్యత్వ అభియాన్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 :(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్లోని లెనిన్ నగర్ ప్రాంతంలో సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత అధ్యక్షతన భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరవ్వడం జరిగింది. కార్పొరేటర్ లెనిన్ నగర్ ప్రాంతంలో ప్రతి ఒక్క వీధి వీధి తిరుగుతూ ప్రతి ఒక్కరిచే సభ్యత్వ నమోదు నిర్వహించడం జరిగింది. డివిజన్లోని నాయకులు కూడా వారి వారి ప్రాంతాల్లో వారి వారి బసీలలో రానున్న రెండు రోజులు ఉద్యమంల సభ్యత్వాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ , డివిజన్ కార్యదర్శి జి శ్రీనివాస్ నేత డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్ , సీనియర్ నాయకులు గోవర్ధన్ ,నరేష్ గౌడ్ ,కుమార్ వీరాచారి ,చెంప తదితరులు పాల్గొనడం జరిగింది.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు: యూనివర్సిటీ









**హైదరాబాద్, అక్టోబర్ 28, నవభూమి ప్రతినిధి–** సబ్ ట్యాంక్ లోనిజేఎన్టీయూ జవహర్లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనివర్సిటీ సమస్యలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉన్న నిరుపయోగంగా ఉన్న ఆ భూమిని ను యూనివర్సిటీ జేఎన్ఏఎఫ్ఏయు కేటాయిస్తున్నట్లు ప్రకటించం ప్రకటించడం పట్ల యూనివర్సిటీ అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలోయూనివర్సిటీ ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చొరవతో విద్యార్థులకు అవసరమైన 10 ఎకరాలస్థలం కేటాయించడం గొప్ప విషయమని జోహార్ లాల్ నెహ్రూ ఆర్ట్ టెక్చర్ ఫైనాన్స్ విద్యార్థుల కోరిక నెరవేరిందని తెలిపారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన చెప్పారు యూనివర్సిటీ రిజిస్ట్రార్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలుసునని విద్యార్థిని దృష్టిలో పెట్టుకుని 10 ఎకరాల స్థలాన్ని కేటాయించినందుకు ఆయన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు చెప్పారు ఈ సమావేశంలో ప్రొఫెసర్ వినోద్ మాట్లాడుతూ మాసబ్ ట్యాంక్ లో విద్యార్థుల సమస్యను గుర్తించిన ముఖ్యమంత్రి కి అభినందనలు తెలిపారు ఈ సమావేశంలో ప్రొఫెసర్ రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన ఉండి ఫై ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ కేటాయించినందుకు ఆయన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా బ్రోచర్ను ఆవిష్కరించారు

# విద్యా, పర్యావరణ రంగాల మార్గదర్శి

## ■ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 28, నవభూమి ప్రతినిధి–** విశిష్టమైన విద్యావేత్తగా 30 ఏళ్ల సామాజిక భావజాలికుడు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి. విద్యావేత్తగా మూడు దశాబ్దాలుగా విద్యా రంగంలో అద్భుతమైన సేవలు అందిస్తూ, ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. 30 ఏళ్లుగా, ఆయన పాఠశాలల నిర్వహణలో, విద్యార్థుల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ఆయన పాఠశాలలను తీర్చిదిద్దారు.

**లోటస్ ల్యాప్ పాఠశాల విద్యా విధానంలో కొత్త మార్గాలు**

డాక్టర్ గోపాల్ రెడ్డి హైదరాబాద్‌లోని దిల్సుఖ్‌నగర్ బోడుప్పల్‌లో ఉన్న లోటస్ ల్యాప్ పాఠశాలల చైర్మన్ గా ఉన్నారు. ఈ పాఠశాలలో విద్య నేర్పడమే కాకుండా, విద్యార్థులకు నైతిక విలువలు, పర్యావరణ బాధ్యత వంటి అంశాలను క్రమపద్ధతిలో నేర్పిస్తున్నారు. ఆయన పాఠశాలలో విద్యార్థులు పాఠశాల చదువుతో పాటు వంట చేయడం, రోజువారీ జీవితంలో సాధించవలసిన ముఖ్యమైన నైపుణ్యాలను నేర్చుకుంటారు. ఈ విధానాలు పిల్లలలో తేలికగా ఉపయోగపడే జీవనపాఠాలను కల్పిస్తున్నాయి.

**పర్యావరణ పరిరక్షణ పట్ల అంకిత భావం**

డాక్టర్ గోపాల్ రెడ్డి విద్యారంగంలోనే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో సైతం తమదైన ముద్ర వేశారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారుగా, పర్యావరణ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన విద్యార్థులకు పర్యావరణ శ్రేయస్సు పట్ల అవగాహన కల్పించడం, ప్రకృతి సంరక్షణపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం వంటి అనేక కార్యక్రమాలను చేపడుతున్నారు.

భవిష్యత్తు తరం పట్ల బాధ్యత....

డాక్టర్ గోపాల్ రెడ్డి విద్యాపరమైన దృక్పథం ఎంతో విభిన్నంగా ఉంటుంది. ఆయన విద్యార్థులను సాంకేతికంగా ప్రావీణ్యం కలిగినవారిగా మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యత గల వ్యక్తులుగా తీర్చిదిద్దడం కోసం నిత్యం కృషి చేస్తున్నారు. పాఠశాలలోనే పిల్లలకు వంట చేయడం నేర్పించడం ద్వారా స్వయం సపరతను పెంపొందిస్తున్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా లోటస్ ల్యాప్ పాఠశాలలు.

కార్పొరేట్ పాఠశాలలకు మించి లోటస్ ల్యాప్ పాఠశాలలు విద్యారంగంలో ఉత్తమ ప్రదీపంగా నిలుస్తున్నాయి. డాక్టర్ గోపాల్ రెడ్డి నాయకత్వంలో ఈ పాఠశాలలు విద్యార్థులకు నూతన మార్గాలను నేర్పించడంలో ముందంజలో ఉన్నాయి. సామాజిక గతిని మార్చేందుకు అనేకమంది విద్యార్థులు మెరికల్లా ఇక్కడ అంకురాలుగా మారుతున్నారు. ఇటీవల అనేకమంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో "లోటస్" సుగంధాన్ని వెదజల్లడం అయన చేసిన విద్యా కృషికి నిదర్శనం..!

# అశ్వారావుపేట పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఎన్నిక

**అశ్వారావుపేట టౌన్ అక్టోబర్ 28 నవభూమి:** అశ్వరావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నుకోబడింది. గౌరవ అధ్యక్షులు వెలుగు జాకప్ బాబు, సాధు రమేష్, ఎన్ సత్యం, డి చార్లెస్, పి జాను, భూక్య రామారావు (జాషువా), వెలుగు డేవిడ్ రాజు, ప్రేమ్ సేవ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. క్రైస్తవులకు సంబంధించినటువంటి సమస్యలు అన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి ప్రభుత్వ అధికారుల ద్వారా క్రైస్తవులకు రావలసిన రాయితీలు బరియల్ గ్రౌండ్ కమ్యూనిటీ హాలు క్రైస్తవులపై జరుగుతున్నటువంటి దాడులను గూర్చి మాట్లాడుతూ ఒక నూతనమైన కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది. ప్రెసిడెంట్ రెవ గుబ్బల సుజీవరాజు, వైస్ ప్రెసిడెంట్ కొడమంచిలి వరప్రసాద్, జనరల్ సెక్రెటరీ రెవ. కుంజా కిరణ్ పాల్, జాయింట్ సెక్రెటరీ వాడపల్లి రవిబాబు,
ట్రెజరర్ బాదావత్ చంద్రశేఖర్ (సాల్మన్),



కన్వీనర్ రెవ. మట్టగొయ్య, ఉదయ్ పాల్,
కమిటీ సభ్యులు జి జాషువా, ఎం అబ్రహం, పాయం యిర్మియ, నార్లపాటి శ్యాంబాబు, తూటి కుంట జీవన్ బాబు, వర్షిప్ టీమ్ మట్ట గొయ్య, గాబ్రియేల్, వరిగేటి బెంజి మెన్, ప్రేమ్ సేవ తదితరులను ఎన్నుకున్నారు